www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 21 మార్చి 2024 | 5 | ఏలూరు



36,146 పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగుల తొలగింపు

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో రాజకీయ ప్రకటనలకు సంబంధించి 36,146 పోస్టర్లు, బ్యానర్లు, ఫొటోలు, తదితరాలు తొలగించామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి పబ్లిక్ ఆస్తుల వద్ద ఉన్న ఫొటోలతో కూడిన 1,445 వాల్ రైటింగులు, 8,336 పోస్టర్లు, 8,319 బ్యానర్లు, 3,488 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 21,581 తొలగించినట్లు చెప్పారు. ప్రయివేట్ ప్రదేశాల్లో ఉన్న 1,259 వాల్ రైటింగ్లు, 5,854 పోస్టర్లు, 4,875 బ్యానర్లు, 2,570 హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 14,558 తొలగించామని తెలిపారు.

'కూటమి'లో కంగారు..!

- ఎంపీ అభ్యర్థుల ఎంపికపై వీడని ఉత్కంఠ
- నరసాపురం, ఏలూరు సీట్లు ఏ పార్టీకో తెలియక గందరగోళం
- అభ్యర్థుల ఎంపికలో జాప్యంపై కూటమి నేతల్లో అసంతృప్తి
- ముమ్మరంగా వైసిపి ఎంపీ అభ్యర్థుల ప్రచారం
- పోలవరం, కైకలూరు స్థానాల్లో బరిలో నిలిచేదెవరో?



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

టిడిపి, జనసేన, బిజెపి కూటమిలోని నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర అలజడి నెలకొంది. ప్రత్యర్థి పార్టీ వైసిపికి చెందిన ఎంపీ అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ కూటమి నుంచి పోటీచేసే ఎంపీ అభ్యర్థులను ఇప్పటికీ ప్రకటించకుండా జాప్యం చేయడంపై కూటమిలోని పార్టీల నాయకులు, కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎంపీ అభ్యర్థులెవరో తేల్చండంటూ ఆయా పార్టీల నాయకులు అధిష్టానం వద్ద మొరపెట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో రెండు ఎంపీ స్థానాలు ఉన్నాయి. పొత్తులో భాగంగా నరసాపురం స్థానంలో బిజెపి అభ్యర్థి, ఏలూరు స్థానం నుంచి టిడిపి అభ్యర్థి పోటీ చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. టిడిపి, జనసేన, బిజెపి పొత్తు కుదిరి చాలా రోజులైంది. ఇప్పటికీ ఎంపీ అభ్యర్థుల ఎంపిక మాత్రం కొలిక్కిరాలేదు. అధికార పార్టీ వైసిపి ఎంపీ అభ్యర్థులను ముందుగానే ప్రకటించింది. ఏలూరు ఎంపీ స్థానానికి కారుమూరి సునీల్‌కుమార్, నరసాపురం ఎంపీ స్థానానికి గూడూరి ఉమాబాలను వైసిపి ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. దాదాపు నెలరోజులుగా వీరు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. టిడిపి కూటమి మాత్రం ఎంపీ అభ్యర్థులను ఇప్పటికీ తేల్చని పరిస్థితి నెలకొంది. నరసాపురం బిజెపి ఎంపీ అభ్యర్థిగా కనుమూరి రఘురామకృష్ణంరాజు పోటీ చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆయన ప్రస్తుతం ఏ పార్టీలోనూ లేరు. బిజెపి రఘురామకృష్ణంరాజుకు టిక్కెట్ ఇచ్చేందుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఆ కారణంగానే అభ్యర్థులను ఇప్పటికీ ప్రకటించలేదని చెబుతున్నారు. ఒకవేళ బిజెపి ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోతే ఏలూరు ఎంపీ స్థానం బిజెపికి కేటాయించి నరసాపురంలో టిడిపి తరపున రఘురామకృష్ణంరాజు బరిలోకి దిగే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో ఆయా పార్టీల నాయకుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఏలూరు ఎంపీ అభ్యర్థిగా టిడిపి నుంచి పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. గోరుమచ్చి గోపాల్‌యాదవ్, పుట్టా మహేష్‌యాదవ్, ఐపిఎస్ అధికారి సత్యనారాయణగౌడ్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఎంపీ అభ్యర్థుల విషయంలో టిడిపి కూటమి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే అభిప్రాయం ఆయా పార్టీల్లోని నాయకులు, కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. ఎంఎల్ఎ అభ్యర్థులకు తోడుగా ఎంపీ అభ్యర్థి సైతం ప్రచారంలో ఉంటే బాగుంటుందని, అలా లేకపోవడం కొంత ఇబ్బందిగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏలూరు బిజెపి ఎంపీ అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపన చౌదరి) బహిరంగంగానే చెబుతున్నారు. బిజెపి నాయకులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి 'తపనకే టిక్కెట్ ఇవ్వాలంటూ మాట్లాడించిన సంగతి తెలిసిందే. బిజెపి వ్యవహారంతోనే లోకసభ అభ్యర్థుల ఎంపికలో తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయనే భావన వ్యక్తమవుతోంది.

పోలవరం, కైకలూరు బరిలోకి దిగేదెవరో?

కూటమిలో భాగంగా పోలవరం టిక్కెట్ జనసేనకు, కైకలూరు టిక్కెట్ బిజెపికి ప్రచారం ఉంది. అన్ని నియోజకవర్గాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం సాగుతున్నప్పటికీ పోలవరం, కైకలూరు స్థానాల్లో మాత్రం ఇప్పటికీ అభ్యర్థులు ఎవరనేది తేలని పరిస్థితి ఉంది. కైకలూరులో బిజెపి తరపున సోము వీర్రాజు పోటీ చేయనున్నట్లు ప్రచారం సాగుతోంది. మరోపక్క మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పేరు సైతం విన్పిస్తోంది. పోలవరం జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు పేరు వినిపిస్తున్నా ఆర్థిక కారణాల రీత్యా ఆయనకు టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. దీంతో పోలవరం, కైకలూరు అభ్యర్థులను తేల్చాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో తమ పార్టీ అధిష్టానాలను కోరుతున్నారు.

గెలిస్తే మీకెంత.. ఓడితే మాకెంత..!

రోజురోజుకీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్న చేసుకోవడంలో బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో పందెంరాయుళ్లు తమ జోరు పెంచారు. అభ్యర్థుల గెలుపోటములు.. పార్టీల బలబలాలు.. సాధించే మెజార్టీలపై ఎన్నికల ఆరంభంలోనే పందేలు ప్రారంభించారు. అభ్యర్థులు గెలిస్తే మీకెంత.. ఓడిపోతే మాకెంత అనే విధంగా పందేలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లాలో పందెంరాయుళ్ల రాజకీయం రసవత్తరంగా మారింది.



- ఎన్నికల వేళ జోరందుకున్న పందేలు
- అనూహ్యంగా నామినేషన్లు వేయకుండానే పందేలు
- అభ్యర్థుల ఎంపిక నుంచి గెలుపోటములపైనా పందేల జాతర
- సెగలు పుట్టిస్తున్న జిల్లా రాజకీయం

ప్రజాశక్తి - భీమవరం

పందేలకు పెట్టింది పేరు పశ్చిమగోదావరి జిల్లా. ఇక్కడ అనేక సందర్భాల్లో వివిధ రకాల పందేలు నిత్యం సాగుతూనే ఉంటాయి. ఇక ఎన్నికలు వస్తే పందెంరాయుళ్లు బిజిబిజీనే. సాధారణ ఎన్నికలకు అటు రాజకీయ పార్టీలతోపాటు ఇటు అధికార యంత్రాంగం కూడా సిద్ధమైంది. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ కూడా విడుదలైంది. ఉమ్మడి జిల్లాలో ఎంపీ అభ్యర్థులు, రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతిపక్ష కూటమి అభ్యర్థులు మినహా మిగిలిన చోట్ల అభ్యర్థులను సైతం అధికార, ప్రతిపక్షాలు ప్రకటించేశాయి. అభ్యర్థులు సైతం ప్రజాక్షేత్రంలో ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. 2014 ఎన్నికల్లో టిడిపి జిల్లాలో క్లీన్‌స్వీప్ చేసింది. 2019 ఎన్నికల్లో 13 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలను వైసిపి గెలుచుకుంది. రెండు స్థానాలతో టిడిపి సరిపెట్టుకుంది. ఆ ఎన్నికల్లో రూ.కోట్లలో పందేలు సాగాయి. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో పూర్వ వైభవాలను సాధించేందుకు పార్టీలు తంటాలు పడుతున్నాయి. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి పార్టీ స్థితిగతులు, బలాబలాలు, ఆర్థిక, అంగబలం, సామాజిక తరగతుల వారీ బలాలను చూసి మరి అభ్యర్థులను బరిలోకి దింపారు. ఈ నేపథ్యంలో వీటిని అదునుగా చేసుకుని పందెంరాయుళ్ల రాజకీయ వ్యూహాలను రచించి మరీ పందేలు ప్రారంభించారు. అభ్యర్థుల పోటీ ఖర్చుకుపైనే పందేలు సాగుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే పందెంరాయుళ్ల వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. ఎన్నికల ఆరంభంలోనే పందేలు జోరందుకున్నాయంటే రానున్న రోజుల్లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఈ ఏడాది సంక్రాంతి కోడి పందేలతో మొదలైన బెట్టింగ్‌లు తర్వాత క్రికెట్ మ్యాచులపై సాగాయి. ప్రస్తుతం పందెంరాయుళ్ల దృష్టి సార్వత్రిక ఎన్నికలపై పడింది. గతంలో పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు, తరువాత కౌంటింగ్ వరకూ గెలుపోటములపైనే పందేలు సాగేవి. ప్రస్తుతం పందేల ట్రెండ్ మారింది. అభ్యర్థుల ఎంపిక దశ నుంచే పందేలు సాగుతుండటం గమనార్హం. టిడిపి, జనసేన అభ్యర్థులు ఎన్ని స్థానాల్లో విజయం సాధిస్తారు, ఏఏ నియోజకవర్గాలు కేటాయిస్తారు, అసలు పొత్తు ఉంటుందా, ఉండదా, పవన్‌కల్యాణ్ భీమవరంలో పోటీ చేస్తారా, చేయరా అంటూ రకరకాల పందేలు జోరుగా సాగాయి. అలాగే ఉండి టిడిపి అభ్యర్థిత్వంపైనా బెట్టింగులు సాగాయి. సుమారు రూ.ఐదు కోట్ల పందెం ఇక్కడ జరిగిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. నరసాపురం ఎంపీ స్థానానికి టిడిపి కూటమి నుంచి ఏ పార్టీ బరిలో ఉంటుందనే అంశంపైనా భారీగా పందేలు జరిగాయి. ప్రస్తుతం జిల్లాలో ఏ పార్టీ ఎక్కువ సీట్లు దక్కించుకుంటుందనే అంశంపై పందేలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిసింది.

గెలిచే స్థానాలపైనే ప్రధాన దృష్టి

జిల్లాలో పందెంరాయుళ్లు అభ్యర్థులు గెలిచే స్థానాలపైనే కేంద్రీకరించినట్లు తెలిసింది. అభ్యర్థుల బలాబలాలు, ఆర్థిక పరిస్థితులు, జనాదరణ, పార్టీ స్థితిగతులు వంటి అంశాలను పరిశీలించి పందేలకు తెర తీసినట్లు సమాచారం. ఇప్పటికే నరసాపురంలో జనసేన టిక్కెట్ బొమ్మిడి నాయకర్‌కు దక్కుతుందని పందెం గెలిచి పందెంరాయుళ్లు ఉత్సాహంలో ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలో చాలామంది గెలిచిన మొత్తాన్ని జనసేన అభ్యర్థులపై పందెం పెట్టేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేస్తుండగా రెండు చోట్ల కచ్చితంగా ఈ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఒక పందెం నడుస్తుంటే, మూడు చోట్లా ఆ పార్టీదే గెలుపు అని రెండో పందెం జరిగిందని సమాచారం. ఇదిలా ఉంటే ప్రధానంగా అధికార పార్టీ అభ్యర్థులు గెలిచే స్థానాలపైనా జోరుగా పందేలు సాగుతున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గెలిచిన అభ్యర్థులపై భారీ స్థాయిలో పందేలు వేస్తున్నట్లు సమాచారం. ఆచంట వైసిపి అభ్యర్థి గెలుపుపై రూ.8 కోట్లు వరకు పందేలు వేసినట్లు తెలిసింది. భీమవరం వైసిపి అభ్యర్థిపైనా భారీగా పందెం జరిగినట్లు ప్రచారం సాగుతోంది. తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు వంటి నియోజకవర్గాల్లో స్థానిక పరిస్థితులు బట్టి పందేలు సాగుతున్నట్లు సమాచారం. మరోవైపు ప్రజానాడి తెలుసుకునేందుకు పందెంరాయుళ్ల గ్రామాల్లో తిరుగుతున్నారు. మరికొందరు సర్వేలు కూడా చేయిస్తుండటం గమనార్హం.

చిరుజల్లులు.. రైతుల్లో గుబులు..!

- ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులు
- పిడుగుపాటుకు వ్యక్తి మృతి

జిల్లాలో బుధవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమైంది. మధ్యాహ్నం సమయంలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో, పశ్చిమగోదావరి జిల్లా ఆచంట తదితర ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురిసింది. అయితే ఈదురుగాలులు జనాలను ఆందోళనకు గురి చేశాయి. దీనికితోడు ఉరుములు, మెరుపులు భయభ్రాంతులకు గురి చేశాయి. ఏలూరు జిల్లాలో పొగాకు, మిరప, మినుము పంటలను కాపాడుకునేందుకు రైతులు పరుగులు తీశారు. అయితే కొద్దిపాటి జల్లులే పడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



మినుమును సంచుల్లోకి నింపుతున్న రైతులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

పట్టణంలో బుధవారం మధ్యాహ్నం చిరుజల్లులు పడ్డాయి. దీంతో జనం ఎండ వేడిమి నుంచి కాస్త ఉపశమనం పొందారు. కొద్దిసేపు ఈదురుగాలులు వీస్తూ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది.

జీలుగుమిల్లి: మండలంలో పలుచోట్ల బుధవారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురిసింది. అప్పటి వరకు ఎండగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మేఘావృతమైంది. అనంతరం వర్షం కురవడంతో రైతులు పొలాల్లో ఉన్న పంటలను కాపాడుకునేందుకు బరకాలతో పరుగులు తీశారు. మండలంలో పలుచోట్ల పొగాకు, మిరప చేతికొచ్చి ఉన్నాయి. వర్షాలు ఇంకా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలపడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ముదినేపల్లి: వర్ష సూచనతో మినుము రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం మండలంలో పలు గ్రామాల్లో చిరుజల్లులు పడటంతో రైతులు పంటను కాపాడుకునేందుకు పరుగులు తీశారు. 20 రోజులుగా మండలవ్యాప్తంగా మినుము తీతలు సాగుతున్నాయి. మినుము నూర్పిళ్లు సైతం మండలంలో ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ తరుణంలో అకస్మాత్తుగా రైతులపై పిడుగుపడినట్లుగా వాతావరణంలో మార్పు రావడం, చిరుజల్లులు పడటంతో రైతులు పంటను కాపాడుకునేందుకు పొలాలకు పరుగులు తీస్తున్నారు. కొందరు రైతులు పైరును నూర్పిడి చేసి పంటను సంచుల్లో భద్రపరుస్తుండగా మరి కొంతమంది రైతులు తీసిన పైరును కుప్పలుగా వేసి వాటిపై బరకాలు కప్పి కాపాడుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు మినుము నూర్పిళ్లు ముమ్మరంగా చేపట్టారు. దీంతో రైతులు యంత్రాల కోసం ఎగబడడంతో ఒకసారిగా నూర్పిడి యంత్రాలకు డిమాండ్ పెరిగింది. ఇప్పటికే ఎకరాకు రూ.20 వేలకు పైబడి పెట్టుబడులు పెట్టామని, పంట చేతికందే సమయంలో అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని రైతుల ఆందోళన చెందుతున్నారు. గురువారం నుంచి వర్షాలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

పిడుగుపాటుకు వ్యక్తి మృతి



మృతుడు సత్యనారాయణ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు రూరల్ మండలం చొదిమెళ్ల గ్రామంలో పిడుగు పడి రావూరి సత్యనారాయణ (45) మృత్యువాత పడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సత్యనారాయణ వ్యవసాయం, పాల వ్యాపారం చేస్తుంటాడు. బుధవారం వర్షం వస్తుండటంతో గడ్డివాము తడుస్తుందని భావించి పరదా కప్పడానికి గడ్డివాము వద్దకు వెళ్లిన సమయంలో హఠాత్తుగా పిడుగుపడటంతో మృత్యువాత పడ్డారని కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రశాంతంగా పది పరీక్షలు



పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

పదో తరగతి పరీక్షలు మూడో రోజు బుధవారం ప్రశాంతంగా ముగిశాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసూ నమోదు కాలేదని డిఇఒ ఎస్.అబ్రహం తెలిపారు. బుధవారం ఆంగ్ల పరీక్ష నిర్వహించారు ఈ పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 24,067 మంది హాజరు కావాల్సి ఉండగా వారిలో 23,374 మంది హాజరయ్యారు. 693 మంది గైర్హాజరయ్యారు. వీరి హాజరు శాతం 97.12గా నమోదైంది. ఇక ప్రయివేటు విద్యార్థులు 1135 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 325 మంది మాత్రమే హాజరయ్యారు. 810 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ 48 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశాయి. జిల్లాస్థాయి అబ్జర్వర్ అయిదు కేంద్రాలు, డిఇఒ ఆరు పరీక్ష కేంద్రాలు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ నాలుగు పరీక్ష కేంద్రాలు తనిఖీ చేశారు.

జంగారెడ్డిగూడెం టౌన్ : పదో తరగతి పరీక్షలు మూడో రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇంగ్లీష్ పరీక్షలకు 1959 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1876 మందే హాజరయ్యారు. 83 మంది గైర్హాజరయ్యారు. జంగారెడ్డిగూడెం ఎస్ఐ జ్యోతిబసు బందోబస్తును పర్యవేక్షించారు.

ఇంగ్లీష్ పరీక్షకు 859 మంది హాజరు

కలిదిండి : పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 859 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒ పిడుగు ప్రభాకరబాబు తెలిపారు. మండలంలో ఆరు పరీక్షా కేంద్రాల్లో జరిగిన పరీక్షకు 915 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 859 మంది హాజరయ్యారు. 56 మంది గైర్హాజరైనట్లు ప్రభాకరబాబు తెలిపారు.

మహిళా పోలీసులకు ఆగిన బందోబస్తు విధులు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

మహిళా పోలీసులకు పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులను బుధవారం ఉదయమే నిలిపివేశారు. 'పోలీస్ శాఖ రూటే వేరు 'అంటూ బుధవారం 'ప్రజాశక్తి'లో ప్రచురితమైన కథనానికి పోలీస్ అధికారులు స్పందించారు. డిజిపి ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో మహిళా పోలీసులకు 'పది' పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు కేటాయించిన సంగతి తెలిసిందే. దీనిపై డిజిపి ఉత్తర్వులను గుర్తు చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా విధులు కేటాయించిన అంశాన్ని ప్రజాశక్తి ప్రచురించింది. దీంతో బుధవారం ఉదయమే బందోబస్తు విధులు నిలుపుదల చేస్తున్నట్లు మహిళా పోలీసులకు మెసేజీలు వెళ్లిపోయాయి. దీంతో విధులకు వెళ్లే క్రమంలో అధికారుల నుంచి వచ్చిన మెసేజీలను చూసుకుని మహిళా పోలీసులంతా హర్షం వ్యక్తం చేశారు. ఇకనుంచైనా డిజిపి ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని అంతా కోరుకుంటున్నారు.

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా 23న సదస్సు

ప్రచార ఫ్లెక్సీల ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

స్వాతంత్ర సమరయోధులు, అమరవీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 23న సదస్సు, కళా నీరాజనం, వంద మంది సోషల్ టీచర్లు, హిస్టరీ లెక్చరర్‌కు అభినందన, సత్కార సభను జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ విజ్ఞప్తి చేసింది. స్థానిక అన్నే భవనంలో ఈ కార్యక్రమ ప్రచార ఫ్లెక్సీలను కమిటీ నేతలు ఆవిష్కరించారు. హేలాపురి బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. గుడిపాటి నరసింహారావు, పి.ఆంజనేయులు, జి.శారద, ఎ.మోహిని, కె.శ్రావణి కుమారి, పి.సూర్యప్రకాష్‌రావు, కె.శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 23న పవర్‌పేటలోని ఉద్దరాజు రామం భవనంలో భగత్‌సింగ్ బృందం పోరాటం-ప్రాధాన్యత అనే అంశంపై సదస్సు ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం సంయుక్తంగా నిర్వహిస్తున్నామన్నారు. వివిధ స్కూళ్లలోని సోషల్ టీచర్లు, కాలేజీల్లో హిస్టరీ లెక్చరర్లుగా పని చేస్తున్న వంద మందిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆ సందర్భంగా వారిని సత్కరిస్తామని చెప్పారు.



ప్రచార ఫ్లెక్సీలను కమిటీ నేతలు

ట్రిపుల్ ఐటిలో టెక్‌జైట్-24 పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

నూజివీడు ట్రిపుల్ ఐటి క్యాంపస్‌లో టెక్ జైట్-24 పోస్టర్, వెబ్‌సైట్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టూడెంట్ అండ్ క్యాంపస్ యాక్టివిటీ సెల్ వారు టెక్ జైట్-24 వెబ్‌సైట్ ద్వారా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి రూ.నాలుగు లక్షల విలువైన బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ వెబ్‌సైట్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

డెంగీతో వాలంటీర్ మృతి!



మృతి చెందిన వాలంటీర్ వెంకటేశ్వరరావు (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - కామవరపుకోట

మండలంలోని అంకా లంపాడులో వాలంటీర్‌గా పని చేస్తున్న గుల్లపూడి వెంకటేశ్వరరావు (28) డెంగీ జ్వరంతో బాధపడుతూ మంగళవారం రాత్రి విజయవాడలోని ఒక ఆసుపత్రిలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయనకు పరీక్షలు చేయించగా డెంగీ అని తేలిందని, దీంతో మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించగా అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వెంకటేశ్వరరావు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.


ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన పోటీలు



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - ఏలూరు

భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు ఏలూరులో బుధవారం పలు విద్యాకేంద్రాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడుతూ భగత్‌సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుని రోమాలు నిక్కబొడుచుకుంటాయన్నారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్‌సింగేనని గుర్తు చేశారు. భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామని, బుధ, గురువారాల్లో ఈ పోటీలు సాగుతాయని తెలిపారు. 23న వేషధారణ, చిత్రలేఖనం, భగత్‌సింగ్‌పై పాటలు పాడటం వంటి కార్యక్రమాలు ఎస్ఆర్‌పేటలోని వైష్ణవి కళాశాలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి.ఠాగూర్‌రాజా, నేతలు సిహెచ్.రాజేశ్వరి, పూజ, జానకేశ్వరరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.


చిన్నారుల వద్ద వైద్యులు, బి.వి.కృష్ణారెడ్డి

తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఏలూరు సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ తలసేమియా భవనంలో బుధవారం 12 మంది తలసేమియా చిన్నారులకు రక్తమార్పిడి చికిత్స నిర్వహించినట్లు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి తెలిపారు. తలసేమియా చిన్నారులకు క్రమం తప్పకుండా ప్రతి వారం రక్తమార్పిడి ప్రత్యేకమైన ఫిల్టర్ సెట్లు ద్వారా చేస్తున్నామని, అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉంచామని అన్నారు. సరిపడా రక్త యూనిట్లు ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తలసేమియా చిన్నారులతోపాటు వారి సహాయకులకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు సిహెచ్.రత్నాజీ ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, డాక్టర్ పిఎంఎస్.శ్రీనివాస్, రెడ్‌క్రాస్ కార్యదర్శి కెబి.సీతారాం, గౌరవ కార్యదర్శి గడియాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.


డ్రమ్ములు అందిస్తున్న సూపర్‌వైజర్

రైతులకు డ్రమ్ముల పంపిణీ

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలో ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్‌సి రైతులకు 200 లీటర్లు, 100 లీటర్లు సామర్థ్యం గల డ్రమ్ములు బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని రమణక్కపేటలో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ఎక్కువ మంది రైతులు ముందుకొచ్చారని ప్రకృతి వ్యవసాయ సూపర్‌వైజర్ శారమ్మ తెలిపారు. డ్రమ్ములు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో పద్మ, నాగమణి, మణి, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి సూర్యతేజ

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఐటిడిఎ పిఒ, పోలవరం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సూర్యతేజ అన్నారు. ఎన్నికల నిర్వహణ, కోడ్ అమలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో, తహశీల్దార్లు, ఎంపిడిఒలు ఇతర శాఖల అధికారులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కోడ్ ఉల్లంఘనకు పాల్పడకుండా చూడాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ సాగుతుందన్నారు.


సాయుధ బలగాల కవాతు

పోలీసుల ఎన్నికల కవాతు

ప్రజాశక్తి - ముసునూరు

ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా పోలీసులు కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ పి.వాసు తెలిపారు. బుధవారం మండలంలోని రమణక్కపేట, అక్కిరెడ్డిగూడెం గ్రామాల్లో ఆర్మీ సిబ్బంది, సిఐఎస్ఎఫ్ఐ సిబ్బంది కవాతు నిర్వహించారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి - భీమవరం రూరల్

అధికార పార్టీ వైసిపి నేతల వేధింపులు తట్టుకోలేక ప్రజలే స్వచ్ఛందంగా జనసేన పార్టీలోకి చేరుతున్నారని మాజీ ఎంఎల్ఎ, జనసేన అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని 36వ వార్డు నుండి జనసేన పార్టీలోకి సుమారు వందమంది చేరారు. రామాంజనేయులుతోపాటు జనసేన జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన పిఎసి సభ్యులు కనకరాజు సూరి, పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి హరి, మాజీ కౌన్సిలర్ తాతరాజు, రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీ బండి రమేష్ కుమార్, చెన్ను శ్రీను, ములుగుర్తి శ్రీను, చెన్ను చందు, గందరపు శ్రీకాంత్, పోలిశెట్టి పవన్, దూది రాము, కట్రెడ్డి రాము, పద్మ, మీనాక్షి, శ్యామాల, కల్పన, ప్రతిభ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : గూడెంలో అధికార వైసిపి పార్టీ అరాచకాలకు ప్రజలు భయపడి జనసేనలోకి వస్తున్నారని జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైసిపి పట్టణ మాజీ అధ్యక్షులు దాగరపు నాగు మంగళవారం రాత్రి జనసేనలో చేరారు. అయినతో పాటు సుమారు 200 తన అనుచరులను బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో, నియోజకవర్గంలో దాచుకోవడం, దోచుకోవడం అనే విధంగా తయారైందన్నారు.

27న పాత జీపు వేలం

ప్రజాశక్తి - ఏలూరు

ఏలూరులోని అసిస్టెంట్ కమిషనర్ స్టేట్‌ట్యాక్స్ ఆఫీస్‌లోని పాత జీపును ఈ-ఆక్షన్‌లో ఈ నెల 27న వేలం వేస్తున్నామని ఏలూరు జిల్లా స్టేట్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఏలూరులోని నరసింహరావుపేట, ఉషాబాల కాంప్లెక్స్‌లో స్టేట్ ట్యాక్స్ ఏలూరు 1 సర్కిల్ ఆఫీస్‌లో పరిశీలించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ-ఆక్షన్‌లో పాల్గొనదలచిన వారు ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు Konugolu.ap.gov.in వెబ్‌సైట్‌లో జరిగే ఈ-ఆక్షన్‌లో పాల్గొనవచ్చని తెలిపారు.

కులాల మధ్య చిచ్చుపెట్టొద్దు

బిసి నేత గంటా ప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

దెందులూరు మాజీ ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ పదవీ ఆకాంక్షతో కులాల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరించడం తగదని, ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు గంటా ప్రసాద్, దెందులూరు జెడ్‌పిటిసి నెట్ల లీలా నవకాంత్, శ్రీరామవరం సర్పంచి కామిరెడ్డి నాని హెచ్చరించారు. దెందులూరు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దెందులూరు మండలం తిమ్మన్నగూడెంలో 'నేను సిద్ధం-మా ఊరు సిద్ధం' కార్యక్రమానికి మంగళవారం ఎంఎల్ఎ అబ్బాయిచౌదరి విచ్చేశారన్నారు. ప్రచార రథం వెళ్లే సమయంలో కొందరు ఆకతాయిలు మహిళలపై వికృత చేష్టలు చేస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకున్నారని తెలిపారు. అయితే ఎంఎల్ఎ అబ్బాయి చౌదరి గ్రామస్తులకు నమస్కారం చేసినప్పుడు తిరిగి నమస్కారం చేయలేదని తమపై దాడి చేశారంటూ టిడిపి నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందిన వ్యక్తి నేడు అదే గ్రామంలో ముఖంపై చిన్న గాయమూ లేకుండా తిరుగుతున్నాడని చెప్పారు. కులాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రచారం సాగిస్తున్న ముద్రగడ భరత్‌పై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



ప్రదర్శిస్తున్న భాస్కర్‌రావు, విద్యార్థులు

బాలలకు రాజ్యాంగ విలువలు నేర్పించాలి

ప్రజాశక్తి - మండవల్లి

రాజ్యాంగ విలువలను నేటి బాలలకు నేర్పించడం ఎంతో అవసరమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యత సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు స్పష్టం చేశారు. మండలంలోని ఆనందపురం ఐసిఎం ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులతో రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ చేయించి బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకంలోని బొమ్మలను విద్యార్థులకు బుధవారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడారు. బాల్యం నుండే రాజ్యాంగ విలువలు నేర్పడం ద్వారా భారతావని ముఖచిత్రం మార్చవచ్చన్నారు. రాజ్యాంగం తయారు చేసుకుని ఏడు దశాబ్దాలకుపైగా అయినా రాజ్యాంగంలోని అనేక చట్టాలు, నిబంధనలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో ఐసిఎంఎఇ డేట్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జి.శామ్యూల్, విద్యార్థులు పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు


ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

టి.నరసాపురం : గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ఆప్రో సంస్థ కోఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. మండలంలోని వల్లంపట్ల పంచాయతీలోని తిరుపతిపాడు గ్రామంలో మేండలీజ్ కంపెనీ సహకారంతో ఆప్రో సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు గుడ్‌సమరిటిన్ కేన్సర్ హాస్పిటల్ వైద్య బృందంచే ఉచిత వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో వినీల్, చందు వైద్య బృందం 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆప్రో సంస్థ సిబ్బంది రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగింపు

ప్రజాశక్తి - ముసునూరు

ఎన్నికల కోడ్‌కు వ్యతిరేకంగా ఉన్న బ్యానర్లు, ఫ్లెక్సీలను పూర్తిగా తొలగించాలని ఎంపిడిఒ సిహెచ్.పద్మావతి, ఎస్ఐ పి.వాసు స్పష్టం చేశారు. బుధవారం రమణక్కపేటలో ఫ్లెక్సీలు, బ్యానర్‌లను తొలగించారు. రమణక్కపేట , కాట్రేనిపాడు గ్రామాల్లో తహశీల్దార్ బాజీ ఆధ్వర్యాన సిబ్బంది కోడ్‌కు వ్యతిరేకంగా ఉన్న వాటిని తొలగించారు.


ప్రచారంలో కొలుసు పార్థసారధి

ఎంఎల్ఎగా గెలిచి సమస్యలు పరిష్కరిస్తా

టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

తాను ఎంఎల్ఎగా గెలిచి సమస్యలు పరిష్కరిస్తానని టిడిపి అభ్యర్థి కొలుసు పార్థసారధి అన్నారు. పట్టణంలోని 7, 8, 9 వార్డుల్లో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదో వార్డులో పాలడుగు వెంకట్రావు ప్రారంభించిన ఇండోర్ స్టేడియంను పూర్తి చేయడంతోపాటు 7, 8 వార్డుల్లో డ్రెయినేజీలను వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ దుర్గాప్రసాద్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆధారాల్లేకపోతే నగదు సీజ్

ప్రజాశక్తి - మండవల్లి

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పరిమితికి మించి ఆధారాలు లేకుండా నగదు తరలిస్తే సీజ్ చేస్తామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి పగడాల సురేష్ స్పష్టం చేశారు. స్థానిక ప్రధాన సెంటర్లో బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లను ప్రభావితం చేసేలా మద్యం, డబ్బు, వెండి బంగారం తదితర బహుమతులను తరలించడం నేరమన్నారు. వాటిని తరలించే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎఎస్.సుభానీ, ఎంపిడిఒ బేబీ శ్రీలక్ష్మి, ఎస్ఐ రామచంద్రరావు, అధికారి ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

23న ఆక్వారైతుల చలో భీమవరం వాయిదా

ప్రజాశక్తి - పాలకొల్లు


ఈనెల 23న చలో భీమవరం కార్యక్రమాన్ని తాత్కాలికంగా విరమించినట్లు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు చెప్పారు. స్థానిక ఎస్ఎస్ఎస్ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన ఆక్వా రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చలో భీమవరాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ప్రకటించారు. త్వరలో పాలకొల్లులో 2000 మంది ఆక్వా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి భీమవరంలో 25 వేల రైతులతో చలో భీమవరం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆక్వా రైతుల్లో ఐకమత్యంలేక నష్టాల ఊబిలో రైతులు కూరుకుపోతున్నారని, కనీసం సమావేశాలకు రైతులు రాకపోవడం పట్ల పలువురు రైతు ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క రొయ్య ధర తగ్గిపోతూ ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఫీడ్, సీడ్ ధరలు దారుణంగా పెరుగుతూ రైతులు నష్టాలు ఊబిలో ఉంటున్నారని, పోరాటం లేకపోతే రైతుల మనుగడ కష్టమని సంఘ ఉపాధ్యక్షులు రుద్రరాజు సత్యనారాయణ రాజు చెప్పారు. ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తేనే రొయ్య ఉత్పత్తి తగ్గి, డిమాండ్ ఉంటుందని ప్రధాన కార్యదర్శి బోనం చిన బాబు చెప్పారు. పోరాటం ద్వారానే ప్రభుత్వం రైతులకు విద్యుత్ సబ్సిడీ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని సంఘ నూతన ఉపాధ్యక్షులుగా నియమితులైన పెన్మెత్స సత్యనారాయణ రాజు చెప్పారు. ఇంకా పలువురు రైతు ప్రతినిధులు రైతులు నష్టాలు ఊబి నుంచి గట్టెక్కాలంటే ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఇంకా జాన్ రాజు, గొట్టుముక్కల సూర్య నారాయణరాజు మాట్లాడారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విజయరాజు

వైసిపి అభ్యర్థి విజయరాజు ప్రచారం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

మండలంలోని కట్టపొదలవారిగూడెంలో వైసిపి అభ్యర్థి కె.విజయరాజు పరిచయ కార్యక్రమం కనపర్తి వెంకట సత్యనారాయణ ఆధ్వర్యాన నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌సిఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.


గోపాల్‌యాదవ్‌కు కేకు తినిపిస్తున్న ప్రముఖులు

ఘనంగా గోపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కామవరపుకోట

టిడిపి నేత జి.గోపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు కామవరపుకోటలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు విచ్చేశారు. గోపాల్‌యాదవ్‌కు మాజీ ఎంఎల్ఎలు ఘంటా మురళీ రామకృష్ణ, చింతమనేని ప్రభాకర్, చింతలపూడి టిడిపి అభ్యర్థి సొంగ రోషన్‌కుమార్, మాజీ ఎఎంసి ఛైర్మన్లు జగ్గవరపు ముత్తారెడ్డి, కోనేరు సుబ్బారావు, ఆకుమర్తి రామారావు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

కుటుంబ సభ్యులు మందలించారని చీరతో ఉరేసుకున్న ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి చెందిన ఘటనపై బుధవారం కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు. మండలంలోని రాచన్నగూడెం గ్రామానికి చెందిన హేమంత్ సాయి (19) కాలేజీకి వెళ్లకుండా బయట తిరుగుతున్నాడని కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి జంగారెడ్డిగూడెంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం రాజమండ్రిలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్ట్ కొత్తగూడెం
M.A.T.O.P. No. 124/2023

చిట్వీన్:
పూనమ్ వర్మ ....క్లెయిమ్ -పీటిస్నర్
v/s
1. షేక్ మున్నిష బేగం
2. ది న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కో లిమిటెడ్, Rep, by its బ్రాంచ్ మేనేజర్, D.No.17-145, శ్రీ గణపతి కాంప్లెక్స్, ఫస్ట్ ఫ్లోర్, మైన్ రోడ్, సత్తుపల్లి ఖమ్మం డిస్ట్రిక్ట్. ....ప్రతివాదులు

ప్రతివాది నెం : 1 చిరునామా :
షేక్ మున్నిష బేగం, భర్త : నౌరు, వయస్సు అడల్ట్ సంగలు వృతి : లారీ ఓనర్ బేయరింగ్ నెం : AP-16-TH-1616, R/o. : ఇంటి నెం : 3-19, బందులదొడ్డి స్ట్రీట్, జీలుగు మిల్లీ మండలం, ఏలూరు డిస్ట్రిక్ట్. ఆంధ్రప్రదేశ్

పైన పేర్కొన్న క్లెయిమ్ -పేటిస్నర్ మీపై యాక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టుకునుటకు దావా వేసి ఉన్నారు, అట్టి ధావాలో పలు సార్లు కోర్ట్ నుండి ధావా సమన్లు పంపించనను అట్టి సమన్లు తీసుకొనకుండా మీరు ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. సదరు కేసు మీ హాజరు కొరకై **తేది:12-04-2024న ఉదయం 10.30 గంగలకు** హాజరు కావలెను. సదరు కేసులో మీరు కానీ మీ తరపున లాయర్ గాని హాజరు కానీయెడల కోర్ట్ వారు సదరు కేసు తీర్పు పరోక్షకంగా తీర్మానించపడును.

కోర్ట్ వారి అనుమతితో

ఇట్లు
P. గోపీనాథ్
P. నాగేశ్వర రావు
న్యాయవాదులు, కొత్తగూడెం
Ph: 6300195619

తేది: 20-03-2024.
కొత్తగూడెం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 63/2023

Between:
Bommana Krishna Kumar, S/o. Subbarao, Hindu, aged 62 years, Rajamahendravaram. ***...Plaintiff***
AND
Basina Satyavathi, W/o. Hema Sankara Rao, Hindu, aged 61 years, House wife, D.No. 24-4-8, Kalakuri vari Street, Sreerampuram, Sivaraopeta, Bhimavaram, W.G.Dt., 534204. ***...1st Defendant***

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-4-2024 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **వి.విజయ భాస్కరరావు**
16-3-2024 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 380/2023 in O.S. No. 63/2023

Between:
Bommana Krishna Kumar, S/o. Subbarao, Hindu, aged 62 years, Rajamahendravaram. ***...Petitioner/ Plaintiff***
AND
Basina Satyavathi, W/o. Hema Sankara Rao, Hindu, aged 61 years, House wife, D.No. 24-4-8, Kalakuri vari Street, Sreerampuram, Sivaraopeta, Bhimavaram, W.G.Dt., 534204. ***...1st Respondent/ Defendant***

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-4-2024 సంగరం తేదీ ఉదయం 10.30 నిగలకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **వి.విజయ భాస్కరరావు**
16-3-2024 అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the Hon'ble I Addl. Jr. Civil Judge, Eluru
O.S. No. 223/2022

Between:
Sri. Alapati Ram Mohan Rao ***...Plaintiff***
AND
Sri. Addanki Manikyala Rao and 10 Others ***...Defendants***

పై నంబరు దావాలో **D2** అయిన Smt. Viswamsetti Durgavathi, W/o. Maruthi Rao, C/o. Addanki Manikyala Rao, R/o. D.No. 2-5/1, Munduru Village, Pedavegi Mandal, Eluru Dist., **D4** అయిన Smt. K.Nagalakshmi, W/o. K.V.V.Satyanarayana, C/o. Addanki Manikyala Rao, R/o. D.No. 1-43, Munduru Village, Pedavegi Mandal అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 19-04-2024 వాయిదా అయివున్నది.** సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

E.SRINIVASA BABU
ఏలూరు Advocate, Eluru
ది.20-3-24 Ph: 08812-239498

తటస్తులు స్నేహ హస్తం అందించాలి: చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిని ఇంటికి సాగనంపేందుకు టిడిపి కూటమి ఉమ్మడి పోరాటానికి తటస్తులు స్నేహహస్తం అందించాలని టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బడేటి చంటి కోరారు. ఏలూరులోని 23, 24 డివిజన్ల పరిధిలోని విద్యానగర్ సాయిబాబా గుడి వద్ద నుండి నిర్వహించిన ప్రజా సంకల్పయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ఏలూరు ఎంఎల్ఎ స్థానికంగా నివసిస్తున్నప్పటికీ ఈ ప్రాంతంలో కొత్తగా జరిగిన అభివృద్ధి ఏమీ లేదని, కేవలం టిడిపి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధే కళ్లకు కనిపిస్తోందని అన్నారు. అనంతరం పవర్‌పేటలోని టిడిపి కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ టిఎన్.స్వామి, వైసిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జి చోడే కిట్టు, చోడే బాలు టిడిపిలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి చంటి పార్టీలోకి ఆహ్వానించారు.

In the Court of the Hon'ble I Addl. Jr. Civil Judge, Eluru
I.A. No. 208/2022 in O.S. No. 223/2022

Between:
Sri. Alapati Ram Mohan Rao ***...Petitioner/ Plaintiff***
AND
Sri. Addanki Manikyala Rao and 10 Others ***...Respondents/ Defendants***

పై నంబరు పిటిషన్‌లో **R2** అయిన Smt. Viswamsetti Durgavathi, W/o. Maruthi Rao, C/o. Addanki Manikyala Rao, R/o. D.No. 2-5/1, Munduru Village, Pedavegi Mandal, Eluru Dist., **D4** అయిన Smt. K.Nagalakshmi, W/o. K.V.V.Satyanarayana, C/o. Addanki Manikyala Rao, R/o. D.No. 1-43, Munduru Village, Pedavegi Mandal అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 19-04-2024 వాయిదా అయివున్నది.** సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

E.SRINIVASA BABU
ఏలూరు Advocate, Eluru
ది.20-3-24 Ph: 08812-239498

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఏలూరు
O.S. No. 33/2022

Between:
మెతుకుమల్లి రామతులసి **-వాది**
&
మారుమూడి వెంకమ్మ, వగైరాలు **-ప్రతివాదులు**

R2: Konda @ Marumudi Lakshmi Nirmala, W/o. Yahoshava, R/o. D.No. 12-16-40, 2nd Street, Gandhi Nagar, Nidadavolu Village, W.G.Dist.,
R-5: Ganupamu Appalakonda @ Aruna, W/o. Kanakarao, R/o. D.No. 2-20, Goods Shed Road, Pandurangapuram, Eluru, Eluru Dist.,
R-7: Adari Kanaka Vara Vijaya Lakshmi, W/o. Balaji, R/o. D.No. 10-17, Gowri Sankarapuram, Makkinavari gudem Post, T.Narasapuram Mandal, Eluru Dist.,
R-8: Amballa Sanjive, S/o. Durga Prasad, R/o. D.No. 4-12, Undrajavaram Village, Pothunuru Post, Denduluru Mandal, Eluru Dist.,
R-9: Samudrala Leela Maheswara Rao, S/o. Venkata Madhusudhana Rao, GPA Agent, R/o. R.R.Peta, Eluru, Eluru Dist.,

పై నంబరు దావాలో పై ప్రతివాదులకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు 2వ, 5వ, 7వ, 8వ, 9వ ప్రతివాదులు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై దావా **ది. 12-04-2024వ తేదీ ఉదయం 10.30 నిగలకు** పై కోర్టుకి హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల దావా మీ పరోక్షమున విచారించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 12-04-2024

N.Y.V.PRASAD
N.RAMUDU, Advocates
Eluru, Cell: 9010898057

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఏలూరు
I.A. No. 332/2022 in O.S. No. 33/2022

Between:
మెతుకుమల్లి రామతులసి **-పిటీషనరు**
&
మారుమూడి వెంకమ్మ, వగైరాలు **-రెస్పాండెంట్లు**

R2: Konda @ Marumudi Lakshmi Nirmala, W/o. Yahoshava, R/o. D.No. 12-16-40, 2nd Street, Gandhi Nagar, Nidadavolu Village, W.G.Dist.,
R-5: Ganupamu Appalakonda @ Aruna, W/o. Kanakarao, R/o. D.No. 2-20, Goods Shed Road, Pandurangapuram, Eluru, Eluru Dist.,
R-7: Adari Kanaka Vara Vijaya Lakshmi, W/o. Balaji, R/o. D.No. 10-17, Gowri Sankarapuram, Makkinavari gudem Post, T.Narasapuram Mandal, Eluru Dist.,
R-8: Amballa Sanjive, S/o. Durga Prasad, R/o. D.No. 4-12, Undrajavaram Village, Pothunuru Post, Denduluru Mandal, Eluru Dist.,
R-9: Samudrala Leela Maheswara Rao, S/o. Venkata Madhusudhana Rao, GPA Agent, R/o. R.R.Peta, Eluru, Eluru Dist.,

పై నంబరు పిటిషన్‌లో పై రెస్పాండెంట్లుకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున పై కోర్టు వారు 2వ, 5వ, 7వ, 8వ, 9వ రెస్పాండెంట్లు అయిన మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా పిటిషన్ నోటీసులు అమలు చేయుటకు ఆర్డరు వేసియున్నారు. పై పిటిషన్ **ది. 12-04-2024వ తేదీ ఉదయం 10.30 నిగలకు** పై కోర్టుకి హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల పిటిషన్ మీ పరోక్షమున విచారించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది: 12-04-2024

N.Y.V.PRASAD
N.RAMUDU, Advocates
Eluru, Cell: 9010898057

గ్రామపంచాయితీ కార్యాలయము - తాడినాడ

ఆర్.సి. నెం. **టెండరు ప్రకటన** **తేది. 20-03-2024**

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, తాడినాడ గ్రామపంచాయతీ యందు 2024-25 సంగనకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహణకు గాను సీల్డు టెండర్లు ది. 27-03-2024 ఉదయం 11.00 గంగలకు పంచాయతి కార్యాలయం నందు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12.00 గంగలకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయములు ఈ కార్యాలయం పనివేళ యందు కోరి పొందవచ్చును.

వ.నెం.	పని వివరము	పని కాలము	ధరావత్తు
1.	ఫిట్టర్ పనులు-1 (ఒక్కరు)	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-
2.	స్వీపర్ పనులు-2 (ఇద్దరు)	ది.01-04-2024 నుండి 31-03-2025 వరకు అనగా ఒక సంవత్సర కాలం	1000/-

కార్యదర్శి వారి నోట్: గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును మరియు పంచాయతి నిల్వలను బట్టి జీతము చెల్లించబడును.

సం/- **శ్రీ తాడి శ్రీనివాసరావు**
సర్పంచ్, గ్రామపంచాయతి, తాడినాడ
కలిదిండి మండలం, ఏలూరు జిల్లా

సం/- **ఎ.రాఘవేంద్రరావు**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, తాడినాడ
కలిదిండి మండలం, ఏలూరు జిల్లా